# మనం
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట



సోమవారం | 6 | నవంబర్ | 2023 | పేజీలు : 9


# తెలంగాణలో కేసీఆర్ కుటుంబం ఒక్కటే బాగుపడ్డది

- అసమర్థత ఎమ్మెల్యేను గద్దే దించాలి
- 100 రోజుల్లో ఓగులాపూర్ భూనిర్వాసితుల సమస్యను పరిష్కరిస్తా
- ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ గెలవాలి
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడ్

2 లో



# కేసీఆర్ మళ్ళీ గెలిస్తే చిప్ప చేతికే

- తెలంగాణను నాశనం చేసి గుండు కొరిగిర్రు • నిరంకుశ పాలనను అంతమొందించాలి
- ధరణిలో రోజుకో డ్రామా • ఉద్యమకారుడు పొన్నంను గెలిపిద్దాం
- ఇష్టానుసారంగా ప్రాజెక్టుల డిజైన్ • కోట్లతో కట్టిన కాళేశ్వరం పనికి రాదు

- తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొ.కోదండరాం

2 లో



# ధర్మయుద్ధం కేసీఆర్‌తో గజ్వేల్ ప్రజలకే



**-ధర్మాన్ని గెలిపిద్దాం.... కేసీఆర్‌ను ఓడిద్దాం**

**-కేసీఆర్ బాధితులమంతా ఏకమవుదాం**

**-గజ్వేల్ ప్రజల ఓటింగ్‌కు కేసీఆర్ దిమ్మ తిరగాలి**

**-గజ్వేల్ బీజేపి అభ్యర్థి ఈటల రాజేందర్**

గజ్వేల్, నవంబర్ 05, మనం న్యూస్: త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గజ్వేల్ నియోజకవర్గంలో జరిగే ఎన్నికలు కేసీఆర్‌తో గజ్వేల్ ప్రజలకు జరిగే ధర్మయుద్ధమని, ఇందులో ధర్మాన్ని గెలిపించి కేసీఆర్‌ను ఓడించాలని బీజేపి అభ్యర్థి ఈటల రాజేందర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం రోజున గజ్వేల్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరంకుశ, నియంతృత్వ పాలన ధోరణితో కేసీఆర్ బాధితులుగా మారిన గజ్వేల్ ప్రజలకు ఈ ధర్మయుద్ధం ఒక మంచి అవకాశమని, అందులో నేను కూడా ఒక బాధితున్నే అని, మనమంతా ఏకమవుదాం.. ధర్మాన్ని గెలిపిద్దాం... కేసీఆర్‌ను ఓడిద్దామని ఈటల రాజేందర్ పిలుపునిచ్చారు. కేసీఆర్ మాయమాటలకు, బిఆర్ఎస్ ప్రలోభాలకు ప్రజలు లొంగకుండా ధైర్యంగా, స్వేచ్ఛాయుతంగా మీ ఓటు హక్కును వినియోగించుకొని బానిస సంకెళ్ల నుండి విముక్తి పొందేందుకు, రాష్ట్రానికి విముక్తి కల్పించేందుకు కమలం గుర్తుకు ఓటేసి తమ సత్తా చాటాలన్నారు. నవంబర్ 30న వేసే ఓట్లతో కౌంటింగ్ రోజున కేసీఆర్ దిమ్మ తిరగాన్నారు. ప్రజల ఆశీస్సులతో అధికారంలోకి వచ్చి అధికారం ఇచ్చిన ప్రజలనే అణిచివేయాలని చూసిన కేసీఆర్‌కు మిగతా 2లో..

# కాంగ్రెస్‌లోకి కీలక నేత 'గంగుల రుక్మారెడ్డి'

**-ఆయన వెంటే డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి**

**-పార్టీలోకి ఆహ్వానించిన మైనంపల్లి రోహిత్**

**-పాపన్నపేటలో పుంజుకుంటున్న కాంగ్రెస్**

పాపన్నపేట, నవంబర్ 05, మనం న్యూస్: పాపన్నపేట మండలంలో అధికార బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు ఒకరి వెంట మరొకరు కాంగ్రెస్ పార్టీలోకి క్యూ కడుతున్నారు. తాజాగా శనివారం సాయంత్రం మండల పరిధిలోని పొడిచన్‌పల్లి గ్రామానికి చెందిన కీలక నేత గంగుల రుక్మారెడ్డి బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ మెదక్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఆయనతోపాటు తిమ్మానగర్ రాజేశ్వర్‌రెడ్డి, కుటుంబ సభ్యులు డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి, రజనీకాంత్‌రెడ్డి, సర్పంచ్ కిష్టారెడ్డి, మాజీ ఎంపిటిసి కృష్ణమూర్తి, కొనింటి రవి సహా సుమారు 70 మంది అనుచరులు కాంగ్రెస్‌లో చేరారు. కాగా గంగుల రుక్మారెడ్డి మండలంలో కీలక నేతగా అప్పటి రెండవ అతిపెద్ద పంచాయతీ పొడిచన్‌పల్లి గ్రామ సర్పంచ్‌గా 1988లో టిడిపి నుండి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత ఎంపిపి ఉపాధ్యక్షులుగా పని చేశారు. అనంతరం కొత్తపల్లి సొసైటీకి ఛైర్మన్‌గా పని చేసిన అనుభవం ఉన్న నాయకుడు కావడం విశేషం. మండలానికి చెందిన రాజకీయ కురువృద్ధుడు రుక్మారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఆ పార్టీ బలం మరింత పెరిగింది. వీరి చేరిక బిఆర్ ఎస్ పార్టీకి పెద్ద దెబ్బ. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి ఒంటెద్దు పోకడలే తాను పార్టీ మారడానికి ప్రధాన కారణమన్నారు. దాంతోపాటు ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి కనీస గౌరవం ఇవ్వకపోవడం, గ్రామంలో ఇసుక తరలింపు మిగతా 2లో..



# కాంగ్రెస్‌లోకి కీలక నేత

## ‘గంగుల రుక్మారెడ్డి’

మొదటి పేజీ తరువాయి..

వంటివి పార్టీ మారడానికి కారణమన్నారు. తెలుగు దేశంలో సుదీర్ఘకాలం పని చేసి, గ్రామంలో మంచి పట్టున్న నాయకుడు రుక్మారెడ్డి చేరికతో పాపన్నపేట కాంగ్రెస్ కార్యకర్తల్లో మరింత ఉత్సాహం పెరిగింది. రుక్మారెడ్డి చేరికను స్వాగతిస్తున్నామని, ఆయన చేరిక శుభసూచకమని కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు గోవింద్ నాయక్, మండల సీనియర్ నాయకులు ప్రశాంత్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, జీవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేర్వేరు ఘటనల్లో ముగ్గురి ప్రాణాలు కాపాడిన పోలీసులు

### కీలక పాత్ర పోషించిన ఎస్ఐ చైతన్యకుమార్‌రెడ్డి





దౌల్తాబాద్, నవంబర్ 05, మనం న్యూస్ః ప్రేమించుకున్న ప్రేమజంట పెళ్లికి తమ తల్లిదండ్రులు ప్రేమ వివాహానికి తిరస్కరించడంతో ఆ ప్రేమికులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. అదేవిధంగా పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కాగా వారిని దౌల్తాబాద్ ఎస్ఐ చైతన్యకుమార్‌రెడ్డి చాకచక్యంగా సమయానికి చేరుకొని వారి ప్రాణాలను కాపాడారు. వివరాల్లోకి వెళ్తే దౌల్తాబాద్ మండల పరిధిలోని గోవిందాపూర్‌కు చెందిన స్వామి, బాచిరెడ్డిపల్లి రేణుకలు ప్రేమించుకున్నారు. వీరి వివాహానికి తమ తల్లిదండ్రులు ఒప్పుకోకపోవడంతో మనస్తాపానికి గురై దౌల్తాబాద్ అడవి ప్రాంతంలో ఆత్మహత్యకు ప్రయత్నించగా ఎస్ఐ చైతన్యకుమార్‌రెడ్డి సిబ్బంది స్వామి, సతీష్‌కుమార్‌లతో కలిసి దాదాపు మూడు గంటల పాటు అడవిలో గాలించి లొకేషన్ ట్రేస్ చేసి వారి ప్రాణాలను కాపాడారు. అదేవిధంగా మండల పరిధిలోని లింగాయిపల్లి తాండకు చెందిన దుర్గేష్ అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కాగా ఎస్ఐ చైతన్యకుమార్‌రెడ్డి ఆ వ్యక్తి లొకేషన్‌ను ట్రేస్ చేసి కానిస్టేబుళ్లు స్వామి, సతీష్‌కుమార్‌లతో కలిసి అతని ప్రాణాలను కాపాడి వెంటనే ఆసుపత్రికి తరలించి తమ సొంత ఖర్చులతో చికిత్స అందించి అతని ప్రాణాలు కాపాడారు. ఈ సందర్భంగా స్థానికులు పోలీసుల సేవలను అభినందిస్తూ ఎస్ఐ చైతన్య కుమార్‌రెడ్డి సేవలను కొనియాడారు.

# తెలంగాణలో కేసీఆర్ కుటుంబం ఒక్కటే బాగుపడ్డది

కోహెడ,నవంబర్ 5,(మనం న్యూస్)ః తెలంగాణలో కేసీఆర్ కుటుంబం ఒక్కటే బాగుపడ్డదని ఏవరూ కూడా బాగుపడలేదని కరీంనగర్ మాజీ ఎంపీ, హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. మండలంలోని వింజపల్లి, రాంచంద్రాపూర్, వరికోలు, ఎర్రగుంటపల్లి, గొట్లమిట్ట, నారాయణపూర్ గ్రామాల్లో ఆయన ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఓగులాపూర్ భూనిర్వాసితుల సమస్యలను పరిష్కరిస్తానాని ఆయన హామీ ఇచ్చారు. పదేళ్ల పాలనలో ఒక్కరోజు కూడా తన నియోజకవర్గంలోని గ్రామాలను సందర్శించని అసమర్ధత బీఆర్ఎస్ ఎమ్మెల్యేను గద్దె దించాలని ఆయన ప్రజలను కోరారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రజలను వంచించారని ఆయన మండిపడ్డారు. దళితులకు మూడెకరాల భూమి, ఇంటికో ఉద్యోగం, డబుల్ బెడ్‌రూమ్‌లాంటి పథకాల ఆశ చూపి ప్రజలను నట్టేట ముంచారని ఆయన ఆరోపించారు. గతంలో పల్లెలను అభివృద్ధి చేసింది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. సోనియమ్మ విజయభేరి సభలో ప్రకటించిన ఆరు గ్యారంటీలను అధికారంలోకి రాగానే అమలు చేస్తామని ఆయన తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతినెల రూ.2500 ఇవ్వడం జరుగుతుందన్నారు. రూ.500 కే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా పథకం, గృహాజ్యోతి, యువ వికాసం పథకాల





గూర్చి ఆయన వివరించారు. పేదవాళ్లకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడానికి రూ.5 లక్షల సాయం అందిస్తామని ఆయన పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే అసమర్థత వల్ల హుస్నాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని ఆయన ఆరోపించారు. వర్షం పడితే గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతున్నాయని, హై లెవెల్ బ్రిడ్జిలను రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా పెద్ద బ్రిడ్జిలు నిర్మాణం చేపడుతామన్నారు. ఇసుక దోపిడీని అరికట్టి భూమిలో ఉండే నీటి నిల్వలను కాపాడేందుకు చర్యలు చేపడుతామని ఆయన తెలిపారు. ఆనంతరం వింజపల్లి గ్రామసర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు పొన్నం ప్రభాకర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కోహెడ మండల పార్టీ అధ్యక్షుడు మంద ధర్మయ్య,మాజీ సర్పంచ్ వకుళా భరణం భానుప్రకాష్, నాయకులు బస్వరాజు శంకర్, భీంరెడ్డి మల్లా రెడ్డి, దూలం శ్రీనివాస్ గౌడ్, దొ మ్మాట జగన్‌రెడ్డి, చింతకింది శం కర్, ఆయా గ్రామాల కాంగ్రెస్ నా యకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

# ధర్మయుద్ధం కేసీఆర్‌తో గజ్వేల్ ప్రజలకే

మొదటి పేజీ తరువాయి..

ప్రజలు బుద్ధి చెప్పేందుకు ఇదే సరైన అవకాశమన్నారు. గజ్వేల్ స్థానానికి ఈనెల 7న భారీ ర్యాలీ నిర్వహించి నామినేషన్ దాఖలు చేయనున్నానని, కావున నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి బీజేపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. కేసీఆర్‌కు ఓటే సిన పాపానికి ప్రజలంతా ఎంతో బాధపడుతున్నారని, నవంబర్ 30 ఎప్పుడు వస్తుందా, కేసీఆర్‌ను ఎప్పుడు ఓడిద్దామా అని ప్రజలు ఎదురు చూస్తున్నారని, ఇందుకు త్వరలోనే ముహూర్తం ఖరారు కానుందన్నారు. మల్లన్న సాగర్ నిర్మాణంలో భూములు లాక్కోని భూ నిర్వాసితులకు ఉద్యోగాలిస్తామని, పరిశ్రమలు పెడుతామని చెప్పి వారిని ఇంత వరకు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను మరోసారి గెలిపిస్తే బతుకులు ఆగమవుతాయని మర్చిపోవద్దని, కేసీఆర్‌ను ఓడించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కమలం గుర్తుకు ఓటేసి తనను గెలిపించి ప్రజాస్వామ్యాన్ని, ధర్మాన్ని రక్షించుకోవాలన్నారు. కేసీఆర్ కుటుంబ అవినీతి పాలనను అంతమొందించేందుకు ఇదే సరైన సమయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కప్పర ప్రసాద్‌రావు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ గాడిపల్లి భాస్కర్, జస్వంత్‌రెడ్డి, సత్తయ్య, జిల్లా నాయకులు ఎల్లు రామిరెడ్డి, పేర్ల శ్రీనివాస్, నందన్ గౌడ్, ఆములు, బండారి మహేష్, మనోహర్ యాదవ్, బాబా ఏగొండ, నరేందర్, అశోక్, కృష్ణమూర్తి, గుర్రం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ మళ్ళీ గెలిస్తే చిప్ప చేతికే

హుస్నాబాద్,నవంబర్ 5,(మనం న్యూస్)ః కేసీఆర్ మళ్ళీ గెలిస్తే ప్రజలకు చిప్ప చేతికే వస్తుందని తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొ.కోదండరాం అన్నారు. హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని వైశ్యభవన్‌లో ఆదివారం ఆయన మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొ.కోదండరాం మాట్లాడుతూ ప్రణాళిక ప్రకారం మిడ్‌మానేరు ప్రాజెక్టు వద్ద వరద కాలువలు నింపితే మిడ్‌మానేరు నుండి హుస్నాబాద్ ప్రాంతంకు నీళ్లు వస్తాయన్నారు. దేవాదుల ప్రాజెక్టు నుండి నీళ్లు తీసుకొస్తే ఆ నీళ్లు కూడా హుస్నాబాద్ ప్రాంతంకు చేరుకుంటే సాగునీరు వస్తాయన్నారు. తొమ్మిదన్నర సంవత్సరాలలో లక్ష కోట్లు ఇరిగేషన్ మీద ఖర్చు చేసిన ఎక్కడి వేసిన గొంగళి అక్కడే ఉందని ఆయన మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు కాంట్రాక్టర్‌ల ప్రాజెక్టు అని ఆయన ఆరోపించారు. కాంట్రాక్టర్‌ల జేబులు నింపడానికి తీసుకువచ్చిన ప్రాజెక్టు కాళేశ్వరం అని ఆయన పేర్కొన్నారు. రూ.76 వేల కోట్లతో ప్రాజెక్టును డిజైన్ చేసారు. కానీ రూ.1 లక్ష 87 కోట్లకు పెరిగిందన్నారు. దాని ఖర్చు 141 శాతం పెరిగిందన్నారు. ఆ పెరిగిన ప్రాజెక్టును ముఖ్యమంత్రి కేసీఆరే ఇంజనీరు అయ్యి ఆగండి మీకెం తెలుసు అంటూ ఇంజనీర్లను పక్కకు పెట్టి ఇష్టానుసారంగా ప్రాజెక్టును డిజైన్ చేస్తే నాలుగేళ్ళ కాలంలో 100 టిఎంసిల నీళ్లు కూడా తీసుకురాలేదన్నారు. లెక్క ప్రకారం 120 టిఎంసీల నీళ్లను తోడలన్నారు. హుస్నాబాద్ ప్రాంతానికి నీళ్లు రావాలంటే పంపులు పని చేయాలన్నారు. కానీ ఆ పంపులు మునిగినయి అన్నారు. ఎల్లంపల్లి నుండి గోదావరికి వచ్చే సొరంగ మార్గం లీకై పరిస్థితి ప్రమాదకరంగా ఉందన్నారు. మధ్యమానేరు నుండి పైకి నీళ్ళు తెచ్చేటువంటి సొరంగాలు కూడా లీకైతున్నాయని ఆయన తెలిపారు. మల్లన్నసాగర్‌లో 15 టిఎంసీలు నీళ్లు నింపితే తూమ్ కిందకే పోతాయని ఆయన ఆరోపించారు. ఆ ప్రాజెక్టు నుండి నీళ్లను ఎత్తిపోసుకునే చాన్స్ లేదన్నారు. తెలంగాణలో 33 ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయని ఆయన తెలిపారు. అందులో రెండు రద్దు అయినవి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు ఖర్చు చేసిన పైసలతో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తి అయ్యేవి అన్నారు. కాళేశ్వరం అనే గుదిబండకు లక్ష కోట్లు ఖర్చు పెట్టి అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసారని ఆయన మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు కాంట్రాక్టర్ ప్రపంచంలోనే అత్యంత సంపన్నుల స్థానంలో ఆయన స్థానం సంపాదించారన్నారు. గిన్నిస్ బుక్‌లో ఎక్కాలని వారం రోజుల్లోనే 25 వేల టన్నుల కాంక్రీట్ అడ్డగోలుగా వాడడంతోనే ప్రాజెక్టుకు పగుళ్ళు వస్తున్నాయని ఆయన ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని పై పై లెక్కలు తీస్తేనే రూ.25 వేల కోట్లు గల్లంతు అయ్యాయన్నారు. కేంద్రం నుండి వచ్చిన నిపుణుల బృందం డిజైన్ లోపం, నాణ్యత లోపం, నిర్మాణం సరిగా జరగలేదన్నారని ఆయన తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బ్యారేజీలు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళలు పనికి రాకుండా అయ్యాయి అన్నారు. లక్షల కోట్లు కుమ్మరించి కట్టిన కాళేశ్వరం బ్యారేజీలు ఇవ్వాళ పనికిరావన్నారు. తెచ్చిన అప్పు ప్రతి సంవత్సరం రూ.11 వేల కోట్లు వడ్డీ కట్టాలన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు కట్టినపుడు భూనిర్వాసితులకు తక్కువ పరిహారం అందజేసారని ఆయన గుర్తు చేసారు. పోలీసులతో కొట్టించి జేసిబిలతో కూల్చి ప్రజలను ఖాళీ చేపించారని ఆయన మండిపడ్డారు. తెలంగాణకు రూ.5 లక్షల కోట్ల అప్పుకు కారణం కాళేశ్వరం ప్రాజెక్టు అన్నారు. కాళేశ్వరం ఎలా కొట్టుకుపోతుందో కేసీఆర్ అలా కొట్టుకుపోతాడంటూ ఆయన ఆరోపించారు. కేసీఆర్ నిరంకుశ పాలనను అంతమొందించేందుకు ప్రజలందరూ సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ధరణిలో రోజుకో డ్రామా ఉంటుందన్నారు. ధరణిలోని సమస్యలను సవరించాలని ఆయన కోరారు. తప్పులు పోతే సవరించే ఆప్షన్ ఉండలన్నారు. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ జనసమితి మద్దతు ఉంటుందన్నారు. హుస్నాబాద్‌లో తెలంగాణ కోసం పోరాడిన వ్యక్తి మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్నారని ఆయన తెలిపారు. పొన్నంను గెలిపించుకునేందుకు ఉద్యమకారులు, ప్రజలందరూ కదలిరావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మాజీ రుణముక్తి ఛైర్మన్ లక్ష్మారెడ్డి ప్రొఫెసర్‌లు వీరన్న నాయక్, బాపిరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, కౌన్సిలర్ వల్లపు రాజు, పిసిసి సభ్యుడు కేడం లింగమూర్తి, డిసిసి కార్యదర్శి చిత్తారి రవీందర్, సింగిల్ విండో ఛైర్మన్ బొలిశెట్టి శివయ్య, మేకల వీరన్న, కొయడ కొమురయ్య, తదితరులున్నారు.

## సమిష్టిగా ముందుకెళ్తాం...

# కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

-నిరుద్యోగ సమస్య తీరేదెప్పుడు?

-స్థానిక కూలీలకు ఉపాధి ఏది?

-ప్రభుత్వ వైద్యంపై నమ్మకం లేదా

-ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా

-సిద్దిపేట కాంగ్రెస్ అభ్యర్థి పూజల హరికృష్ణ



సిద్దిపేట, నవంబర్ 05, మనం న్యూస్ ప్రతినిధిః టిక్కెట్ కోసం అందరం ప్రయత్నం చేశాం. చివరకు అధిష్టానం ఆశీస్సులు నాకు లభించాయి. టిక్కెట్ ఆశించిన వారంతా అండగా ఉంటామంటున్నారు. సిద్దిపేట కాంగ్రెస్‌లో చీలికలు అన్నమాట అవాస్తవం. సమిష్టిగా వెళ్తాం, ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజలకు వివరిస్తాం, సిద్దిపేటపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని సిద్దిపేట కాంగ్రెస్ అభ్యర్థి పూజల హరికృష్ణ అన్నారు. నియోజకవర్గ అభ్యర్థిగా తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముందుకు సాగుతానని, 37 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ జెండా మోస్తూ వస్తున్న వారందరికీ అండగా ఉంటానన్నారు. అభివృద్ధి మాటున జరుగుతున్న అవినీతిని ఎక్కడికక్కడ ఎండగడుతామని, అభివృద్ధి జరిగిందని వారు చెబుతున్నట్టు నిజమే అయితే నిరుద్యోగ సమస్య ఎందుకు తీరలేదన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాల్సిందిపోయి మద్యం, బిర్యానీలకు అలవాటు చేస్తూ వారి జీవితాలను ఛిన్నాభిన్నం చేస్తున్నారన్నారు. ఉన్నత చదువులు చదువుకున్నా నోటిఫికేషన్‌లు రాకపోవడంతో ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్తున్నారని ఆరోపించారు. సిద్దిపేటలో జరుగుతున్న పనుల్లోనూ ఇతర రాష్ట్ర కూలీలే ఉన్నారని, కనీసం స్థానిక కూలీలకు ఉపాధి కల్పించడంలో కూడా హరీష్‌రావు విఫలమయ్యారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో వసతులను పట్టించుకోవడం లేదని, వైద్య శాఖ మంత్రిగా కొనసాగుతున్న హరీష్‌రావుకు ప్రభుత్వ వైద్యంపై నమ్మకం లేకుండాపోయిందన్నారు. దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో దాడి జరిగితే సిద్దిపేటలో వైద్యం చేయించకుండా హైదరాబాద్‌లోని



కార్పోరేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లడంతోనే పేదోడికో వైద్యం, ఉన్నోడికో వైద్యం అన్న విషయం అర్థమవుతుందన్నారు. రోడ్డు విస్తరణలు, ప్రాజెక్టుల నిర్మాణంలో ఎంతో మంది రోడ్డున పడ్డారని, వీరిని ఆదుకోవాల్సిన బాధ్యత లేదా అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణంలో భూమిని కోల్పోతున్న నిర్వాసితులకు ఒక్కో చోట ఒక్కో ధరను కేటాయించి పరిహారం ఇవ్వడంలోనూ పరిహాసం చేశారన్నారు. దళితబంధు, బిసిబంధు, పేదోళ్లకందలేదని, డబుల్ బెడ్‌రూమ్‌లు పార్టీ కార్యకర్తలకే అందాయని, నిరూపించేందుకు తాము సిద్ధమని, దమ్ముంటే చర్చకు రావాలని సవాల్ చేశారు. ఏకగ్రీవం మాటున బెదిరింపులు జరుగుతున్నాయని, వీటిని ఎక్కడికక్కడ అడ్డుకుంటామన్నారు. ఈ సమావేశంలోపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం, గంప మహేందర్, నాయకులు గూడూరి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఇమామొద్దీన్, మీసం నాగరాజు, బొమ్మల యాదగిరి, మార్క సతీష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, కలీమొద్దీన్, గోపికృష్ణ, వంగరి నాగరాజులు పాల్గొన్నారు.

### రామునిపట్లలో ప్రచారం

ఎన్నికల్లో భాగంగా సిద్దిపేట కాంగ్రెస్ అభ్యర్థి పూజల హరికృష్ణ రామునిపట్ల గ్రామంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారరు. ఆరు గ్యారంటీలను ఇంటింటికి వెళ్లి వివరిస్తూ ఒక్కసారి అవకాశం ఇవ్వాల్సిందిగా అభ్యర్థించారు.

# అవినీతి ప్రభుత్వాన్ని అంతం చేద్దాం

-కాంగ్రెస్ మేనిఫెస్టో చూస్తే బిఆర్ఎస్ నాయకులకు భయం

-తూర్పు జయరెడ్డి

కొండాపూర్, నవంబర్ 05, మనం న్యూస్ః అవినీతి ప్రభుత్వాన్ని అంతం చేద్దామని తూర్పు జయ ప్రకాష్‌రెడ్డి కూతురు జయరెడ్డి అన్నారు. సంగారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి తూర్పు జయప్రకాష్‌రెడ్డి కూతురు జయ రెడ్డి శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గంగారం, మహ్మద్‌పూర్, శివన్నగూడెం, కోనాపూర్ గ్రామాలలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రకటించిందని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని తెలిపారు. ప్రకటించిన గ్యారంటీలతో బిఆర్ఎస్ నాయకులకు భయం పట్టుకుందన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను కాపీకొట్టడం బిఆర్ఎస్‌కే చెల్లుతుందని ఎద్దేవా చేశారు. ప్రజలకు సేవ చేసే భాగ్యం తన తండ్రికి మరోసారి కల్పించాలని వేడుకున్నారు. తొమ్మిదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని ఎద్దేవా చేశారు. సంగారెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి ఎక్కడా కనిపించడం లేదన్నారు.





బిఆర్ఎస్ ప్రభుత్వం పేదవారికి డబుల్ బెడ్‌రూమ్‌లు, ఒక్క దళితునికి దళజతబంధు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే పూర్తిస్థాయి అభివృద్ధి చేస్తామన్నారు. ప్రతి పేద కుటుంబానికి రూ. 500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షల ఇన్సూరెన్స్ కల్పిస్తామన్నారు. రైతుబంధు పథకం ద్వారా ప్రతి సంవత్సరానికి రూ. 15 వేలు అందిస్తామన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామన్నారు. రాష్ట్రంలో ప్రతి మహిళకు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం ఉటుందన్నారు. అనంతరం ఛత్రపతి యువజన సంఘం నాయకులు 60 మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వై. ప్రభు, ఎంపిపి మనోజ్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు విజయభాస్కర్‌రెడ్డి, సదాశివపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ కృపకుమార్, కొండాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, జనరల్ సెక్రటరీ నర్సింలు, కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ సునీల్, వెంకటేశం, మల్లారెడ్డి, నర్సింహారెడ్డి, మల్లేశం, శంకర్‌రెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.



### కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

-ఇది ఆరంభం మాత్రమే

-కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ

బెజ్జంకి, నవంబర్ 05, మనం న్యూస్ః కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మండల బ్లాక్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, బెజ్జంకి మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి సమక్షంలో జిల్లా కిసాన్ సెల్ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి గ్రామశాఖ అధ్యక్షులు రెడ్డి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో లక్ష్మీపూర్ మొదటి వార్డు మెంబర్ ఏగొల్ల అంజయ్య, ముక్కిస రమణారెడ్డి, నీలం మధుకర్‌రెడ్డి, ముక్కిస వీరారెడ్డి, శ్రీహరి, రాజిరెడ్డి, అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు తాడిచెట్టు రాజయ్య, బోనగిరి తిరుపతి, లింగాల ధనరాజ్, వకీల్ , బోనగిరి స్వామి, బోనగిరి మల్లేశం, మల్లయ్య, రాజమల్లు, లచ్చయ్య, పోచయ్యతోపాటు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు ఇది ఆరంభం మాత్రమే అని, ఈ ఎన్నికల్లో నియోజకవర్గంలో బిఆర్ఎస్ పూర్తిగా ఖాళీ అవడం ఖాయమని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

### ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి

-సిద్దిపేట ఏసిపి సురేందర్‌రెడ్డి



సిద్దిపేట రూరల్, నవంబర్ 05, మనం న్యూస్ః ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏసిపి సురేందర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం సిద్దిపేట ఆర్డీఓ, కమీషనర్, టూటౌన్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్‌లతో కలిసి టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఎవరైనా పోలింగ్ బూత్‌ల వద్ద చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు చేసినట్లయితే వారిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు.

### పల్లాకు మద్దతుగా తరలిన కుర్మ సంఘం నాయకులు



చేర్యాల, నవంబర్ 05, మనం న్యూస్ః జనగామ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి మద్దతుగా ఆదివారం జనగామ నియోజకవర్గ కేంద్రంలో కుర్మ సంఘం ఆత్మీయ సభకు చేర్యాల కుర్మసంఘం నాయకులు భారీ ర్యాలీతో తరలివెళ్లారు.ఈ సందర్భంగా కుర్మ సంఘం మండల అధ్యక్షులు శేవల్ల రాజయ్య మాట్లాడుతూ గొల్లకురుమల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. గొల్ల కుర్మలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో దేశంలో ఎక్కడా లేని విధంగా గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. సామాజికంగా యాదవ, కుర్మలు అత్యధిక జనాభా కలిగి ఉన్నారని, గత ప్రభుత్వాలు యాదవులను పట్టించుకోలేదని, కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూశారని విమర్శించారు. యాదవ కురుమల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న సీఎం కేసీఆర్‌కు యాదవ, కురుమలు రుణపడి ఉండాలని పిలుపునిచ్చారు.జనగామ ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

# మూడవసారి కేసీఆర్‌ను సీఎం చేద్దాం

**-డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి**

**-రాష్ట్ర యువత విభాగం ఉపాధ్యక్షులు జుబేర్ పాషా**

ములుగు, నవంబర్ 05, మనం న్యూస్ః బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఈ అసెంబ్లీ ఎన్నికల్లో మూడవసారి కేసీఆర్‌ను సీఎం చేద్దామని డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, రాష్ట్ర యువత విభాగం ఉపాధ్యక్షులు జుబేర్ పాషాలు అన్నారు. ఆదివారం చీలసాగర్, వగునూతి గ్రామాల్లో ఎంపిటిసి కొన్యాల మమత, బాల్‌రెడ్డిలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టనున్నామన్నారు. రైతులకు అండగా నిలిచిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. కావున ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు బిఆర్ఎస్‌కు ఓటేసి కేసీఆర్‌కు హ్యాట్రిక్ విజయం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి జయమ్మ అర్జున్ గౌడ్, వైస్ ఎంపిపి దేవేందర్‌రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ కుక్కల నరేష్ గౌడ్, మండల జనరల్ సెక్రటరీ కుక్కల బాబు గౌడ్, జిల్లా కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు గణేష్ గుప్త, రైతుబంధు సమన్వయ సమతి అధ్యక్షులు నరసింహారెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు



వంగ అక్షిత రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు జగదీశ్వర్‌రెడ్డి, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయా గ్రామాల నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు



చేర్యాల, నవంబర్ 05, మనం న్యూస్ః చేర్యాల మండలంలోని రాంపూర్, కడవేర్గు గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు ఆదివారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారికి కొమ్మూరి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో, దేశంలో నేడు నియంత పాలన సాగుతుందని, ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా ప్రభుత్వాలు నడుస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు వస్తాయన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం కాంగ్రెస్ అలుపెరుగని పోరాటం చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమే అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి, ఆరు గ్యారంటీ పథకాలు, రైతు యువత డిక్లరేషన్, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పథకాలకు ఆకర్షితులై యువత కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో కడవేర్గు గ్రామ వార్డు సభ్యులు బుస్సా శ్రీనివాస్, నరేష్, ఆరుట్ల ఎల్లమ్మ, కొయ్యడ అన్నపూర్ణ, గరునపల్లి రేణుక, ఆరుట్ల కృష్ణవేణి, రవ్వ సత్తవ్వ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు కుల సంఘాల మద్ధతు



అమీన్‌పూర్, నవంబర్ 05, మనం న్యూస్ ప్రతినిధిః మున్సిపల్ పరిధిలోని బాలాజీ కన్వెనషన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు క్షత్రియ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథులుగా పటాన్‌చెరు ఎమ్మెల్యే , బిఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి, శాసన మండలి ఛైర్మన్ భూపాల్‌రెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ ఛైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ విజయానికి ఏకగ్రీవ మద్ధతు ప్రకటిసుతన్నామన్నారు. ఈసారి హ్యాట్రిక్ విజయం అందించి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ నర్సింహా గౌడ్, ఆర్‌సిపురం కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్, సింధు ఆదర్శ్‌రెడ్డి, కౌన్సిలర్ సాధువు మల్లేష్, బాయిని బాలమణి బాలరాజు, కొల్లూరు చంద్రకళ గోపాల్, రాజేశ్వరి, కో ఆప్షన్ సభ్యులు యూసుఫ్, సీనియర్ నాయకులు శేఖర్, సత్యనారాయణ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్టు శంభులింగంపై దాడి తగదు

**డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్**



దౌల్తాబాద్, నవంబర్ 05, మనం న్యూస్ః దౌల్తాబాద్ మండల కేంద్రానికి చెందిన నవ తెలంగాణ సీనియర్ జర్నలిస్టు శంభులింగంపై బిఆర్ఎస్ దాడి చేయడం తగదని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ అన్నారు. ఆదివారం దౌల్తాబాద్ ప్రెస్‌క్లబ్‌లో ఇటీవల దాడికి గురైన జర్నలిస్టు శంభులింగంను డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివాదాన్ని నిలువరించిన పాపానికి దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో ఎంపికి, జర్నలిస్టులకు రక్షణ కరువవడం చూస్తుంటే శాంతిభద్రతలు ఏ విధంగా ఉన్నయో అర్ధమవుతోందన్నారు. జర్నలిస్టులపై దాడి పత్రికా స్వేచ్ఛపై జరిగిన దాడిగా భావిస్తున్నామన్నారు. దాడులు చేయడం పిరికిపంద చర్య అన్నారు. శాంతిభద్రతలను కాపాడాలని, ఈ దాడిని జర్నలిస్టు ప్రజా సంఘాలు ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కె. మహేష్, గట్టు ప్రసాద్‌లు పాల్గొన్నారు.



## చింతా ప్రభాకర్‌కే మా మద్ధతు

**పూర్తి మద్ధతు తెలిపిన లింగాయత్ సమాజం**

సంగారెడ్డి, నవంబర్ 05, మనం న్యూస్ః బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్‌కే మా పూర్తి మద్ధతు ఇస్తామని లింగాయత్ సమాజం పేర్కొంది. సంగారెడ్డి పట్టణంలోని పిఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన వీరశైవ లింగాయత్ సమాజం ఆత్మీయ సమ్మేళనానికి చింతా ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతా ప్రభాకర్‌కు తమ పూర్తి మద్ధతు ఇస్తామని ఏకగ్రీవ తీర్మానం చేశారు. తమ సమాజం కోసం చింతా ప్రభాకర్ ఎంతగానో కృషి చేశారన్నారు. అనంతరం ఎంపి బిబి పాటిల్ మాటాల్డుతూ లింగాయత్‌ల పూర్తి మద్ధతు, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్‌కే అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. అనంతరం చింతా ప్రభాకర్ మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో పదేళ్లలో 60 సంవత్సరాల అభివృద్ధి జరిగిందన్నారు. తన బాల్యం మొత్తం లింగాయత్‌ల మధ్య సాగిందని, రాజకీయంగా నన్ను గెలిపించే ప్రయత్నంలో భాగంగా లింగాయత్‌ల అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. అర్హతను బట్టి ప్రభుత్వంలో చోటు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మీరంతా మద్ధతిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శ్రీహరి, శివరాజ్ పాటిల్, మామిళ్ల రాజేందర్, డిసిసి వైస్ ఛైర్మన్ పట్నం మాణిక్యం, ఆత్మకూరు నాగేష్, లింగాయత్ సఘం జిల్లా మహిళా అధ్యక్షులు ముద్ద శశికల, జనరల్ సెక్రటరీ శారద, సదాశివపేట అధ్యక్షులు చీల మల్లన్న, సంగారెడ్డి అధ్యక్షులు ప్రసాది మధుశేఖర్, కంది సర్పంచ్ విమల వీరేశం, గౌరవ అధ్యక్షులు మంజుల, మీడియా ఇంచార్జ్ నవీన్ కావల్స్కర్‌తో పాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## అభివృద్ధికి అపర భగీరథుడు హరీష్‌రావు

**బిఆర్ఎస్‌కు 3వ వార్డు రెడ్డి సంఘం పూర్తి మద్ధతు**



సిద్దిపేట, నవంబర్ 05, మనం న్యూస్ ప్రతినిధిః రంగధాంపల్లి అభివృద్ధికి అపర భగీరథుడు మంత్రి హరీష్‌రావు అని, ఆయనకు తమ సంపూర్ణ మద్ధతు ప్రకటిస్తున్నామని పట్టణ 3వ వార్డు రెడ్డి సంఘం నాయకులు తెలిపారు. ఆదివారం రోజున మాజీ మున్సిపల్ ఛైర్మన్ రాజనర్సు, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు వంగ నాగిరెడ్డి, కౌన్సిలర్ రేణుక తిరుమల్‌రెడ్డి ఆధ్వర్యంలో 3వ వార్డు రెండ్డి సంఘం సభ్యులు తమ సంపూర్ణ మద్ధతు ప్రకటించి వారికి తీర్మాన పత్రం అదించారు. ఈ సందర్భంగా రాజనర్సు మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు పాలనలో మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి తాగునీటిని అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో పెనుమార్పులు చోటు చేసుకున్నాయని, గత పాలకుల హయాంలో మండలానికి ఒకటి, రెండు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉండేవని, నేడు కేసీఆర్ పాలనలో గ్రామానికో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసుకొని ధాన్యాన్ని ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేసే స్థాయికి రైతన్న ఎదిగేలా బీఆర్ఎస్ పాలన సాగుతుందన్నారు. గత ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి, మంత్రి హరీష్‌రావుకే మద్ధతుగా ఓట్లు వేశామని, ఈ ఎన్నికల్లోనూ మద్ధతు తెలుపుతూ ఓట్లన్నీ మంత్రి హరీష్‌రావుకే వేసి లక్షన్నర పై చిలుకు ఓట్లతో భారీ మెజార్టీ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు వంగ దుర్గారెడ్డి, ముత్యాల కనకయ్య, వంగ అంజిరెడ్డి, నిమ్మ మధుసూదన్‌రెడ్డి, వంగ వెంకటరాంరెడ్డి, నిమ్మ ప్రతాప్‌రెడ్డి, నిమ్మ కిష్టారెడ్డి, నిమ్మ శ్రీకాంత్‌రెడ్డి, నిమ్మ రాంరెడ్డి, దుర్గారెడ్డి (రేషన్), నిమ్మ సాయిరెడ్డి, నిమ్మ అంజిరెడ్డి, నిమ్మ సంజీవ్‌రెడ్డి, నిమ్మ ముత్యంరెడ్డి, నిమ్మ మహేందర్‌రెడ్డి, నిమ్మ సుధాకర్ రెడ్డి, వంగ రాజిరెడ్డి, వంగ రాజశేఖర్‌రెడ్డి, చెప్యాల శ్రీకాంత్‌రెడ్డి, వంగ జైపాల్‌రెడ్డి, వంగ కనకారెడ్డి, వంగ వెంకట్‌రెడ్డి రెడ్డి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి హరీష్‌రావును కలిసిన యువ నాయకులు పట్నం రవితేజ

సంగారెడ్డి, నవంబర్ 05, మనం న్యూస్ః బిఆర్ఎస్ యువ నాయకులు పట్నం రవితేజ ఆదివారం హైదరాబాద్‌లోని మంత్రి హరీష్‌రావు నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పట్నం రవితేజకు సంగారెడ్డి నియోజకవర్గ అభ్యర్థి గెలుపు కోసం పలు సూచనలు, సలహాలు మంత్రి హరీష్‌రావు చేశారు. సంగారెడ్డి నియోజకవర్గ యువతకు ప్రాధాన్యత ఇస్తూ రాబోయే రోజుల్లో అన్ని రంగాల్లో గుర్తింపు ఇవ్వాలని మంత్రిని పట్నం రవితేజ కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు.



# అందరూ తెలంగాణ బిడ్డలే

### -బిఆర్ఎస్‌లో చేరిన ఇస్నాపూర్ రాయలసీమ సంక్షేమ సంఘం

### -ఎమ్మెల్యే అభ్యర్థి మహిపాల్‌రెడ్డి



పటాన్‌చెరు, నవంబర్ 05, మనం న్యూస్ః ఉపాధి కోసం ఎక్కడి నుండో వచ్చి ఇక్కడే స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న వారందరికీ బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని పటాన్‌చెరు ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ గ్రామంలో శనివారం రాత్రి ఏర్పాటు చేసిన రాయలసీమ సంక్షేమ సంఘం ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ



సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధి అవకాశాల కోసం ఎంతో దూరం ఉన్న ఊరిని వదిలేసి పటాన్‌చెరు నియోజకవర్గంలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న వారందరి అభివృద్ధి, సంక్షేమం బిఆర్ఎస్ పార్టీ బాధ్యత అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో తగు ప్రాధాన్యత అందించడంతోపాటు అభివృద్ధి కార్యక్రమాల్లోనూ భాగస్వాములను చేస్తామన్నారు. అనంతరం సంక్షేమ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ తమ కష్ట సుఖాల్లో ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి సంపూర్ణ మద్ధతు ప్రకటిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, పటాన్‌చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, గోవర్ధన్‌రెడ్డి, బండ రాజు, రాంప్రసాద్, సుధాకర్, కృష్ణారెడ్డి, పాములేటి చిన్నా తదితరులు పాల్గొన్నారు.



## మహిపాల్‌రెడ్డికి మద్ధతుగా ఏకగ్రీవ తీర్మానం

### ఆయా పార్టీల నుండి బిఆర్ఎస్‌లోకి చేరికలు

పటాన్‌చెరు, నవంబర్ 05, మనం న్యూస్ః పటాన్‌చెరు నియోజకవర్గం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని లక్ష్మి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ అగ్నికుల క్షత్రియ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే , బీఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి, శాసన మండలి మాజీ ఛైర్మన్ భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నియొజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి చిన్నకంజర్ల సర్పంచ్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో బీజేపి, కాంగ్రెస్ పార్టీ నుండి పలువురు కార్యకర్తలు బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 30న జరిగే ఎన్నికల్లో మహిపాల్‌రెడ్డికి మూడోసారి ఘన విజయాన్ని అందిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు గోవర్ధన్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, బిఆర్‌ఎస్‌వి మండల అధ్యక్షులు సాయి, దుర్గేష్, నర్సింలు, అశోక్, బాలు, నిరంజన్, రాజేష్, వెంకటేష్, బాబు, ముఖిమ్, గణేష్, కాలిమ్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాల భర్తీలో ప్రభుత్వం విఫలం

### -బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలి

### -బీజేపి మండల పార్టీ అధ్యక్షులు దేవరాజు





మిరుదొడ్డి, నవంబర్ 05, మనం న్యూస్ః ఉద్యోగాలు భర్తీ చేయడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపి మండల పార్టీ అధ్యక్షులు దేవరాజు అన్నారు. ఆదివారం మిరుదొడ్డి మండల పరిధిలోని లింగుపల్లి, మల్లుపల్లి గ్రామాలలో దుబ్బాక భాజపా అభ్యర్థి రఘునందన్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ స ందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయకుండా తూతూ మంత్రంగా అమలు చేస్తూ ప్రజలను మభ్య పెట్టడం జరుగుతుందన్నారు. దళితులకు మూడెకరాల భూమి అని చెప్పి, ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, నిరుద్యోగ భృతి అని చెప్పి గద్దెనెక్కిన కేసీఆర్ ఏ ఒక్క హామీని పూర్తి చేయకుండా ప్రజలను మోసం చేసేందుకు తిరిగి తెరమీదికి రావడం జరిగిందన్నారు. ఇప్పటికైనా మిరుదొడ్డి మండల ప్రజలు ఆలోచించి నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి భాజపా అభ్యర్థి రఘునందన్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి రఘునందన్‌రావుతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి మహిళా మోర్చ రాష్ట్ర కార్యదర్శి సుధారెడ్డి, బీజేపి నాయకులు నారాయణరెడ్డి, శేఖర్‌రెడ్డి, రమేష్, నవీన్, శంకర్, బాలకృష్ణ, బిక్షపతి, నాగరాజు, రంగారెడ్డి, పర్శరాములు, రాము, అజయ్‌తోపాటు బీజేపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాసంపల్లి శ్రీనివాసాచారికి బంగారునంది అవార్డు




సిద్దిపేట రూరల్, నవంబర్ 05, మనం న్యూస్ః పేద ప్రజలకు సేవ చేస్తూ జ్యోతిష్యపరమైన శుభ కార్యక్రమాలు చేస్తున్నందుకు గాను రామంచ గ్రామానికి చెందిన బ్రహ్మశ్రీ బాసంపల్లి శ్రీనివాసాచార్యులకు వల్లూరి ఫౌండేషన్ తరుపున బంగారు నంది జ్యోతిష్య పౌరోహిత కళావిషారద బిరుదు, శాలువాతో సత్కరించడం జరిగింది. కాళ్లకుంట కాలనీలోని దాసాంజనేయ దేవాలయంలో పౌరోహిత్యం చేస్తున్న శ్రీనివాసాచార్యులకు ఈ అవార్డు రావడం సంతోషంగా ఉందని, మరింత బాధ్యతను పెంచిందన్నారు.

## దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళన సభను జయప్రదం చేయండి



సిద్దిపేట అర్బన్, నవంబర్ 05, మనం న్యూస్ః నేడు సిద్దిపేట పట్టణంలోని కొండా భూదేవి గార్డెన్‌లో జరగనున్న దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళన సభను విజయవంతం చేయాలని దివ్యాంగుల సంక్షేమ నాయకులు దండు శంకర్, కట్కూరి యాదగిరిలు అన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ నేటి ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి హరీష్‌రావు, రాష్ట్ర వికలాంగుల సహకార శాఖ ఛైర్మ్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డిలు హాజరవుతున్నట్లు తెలిపారు. కావున సిద్దిపేట నియోజకవర్గంలోని దివ్యాంగులందరూ అధిక సంఖ్యలో హాజరై మన ఓటు బ్యాంక్‌ను, మన ఓటును కూడా సకలాంగులతో సమానమని నిరూపించే విధంగా దివ్యాంగులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో డి. భూపతిరెడ్డి, పి. బాలమణి, దబ్బెట యాదగిరి, జింక యాదగిరి, పిడిపెట్టి నారాయణ, మద్దెల నందం, కోటేష్, కైలాస్, యాకుబ్‌లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు

తొగుట, నవంబర్ 05, మనం న్యూస్ః తొగుట మండలం ఎల్లారెడ్డిపేట, సయ్యద్‌నగర్ గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల ద్వారా ప్రజా సంక్షేమ పాలన అందిస్తామ న్నరు. బిఆర్ఎస్ పార్టీలో ఉద్యమకారులకు స్థానం లేదని, పైరవీకారులకుమాత్రమే హవా నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తొగుట మండల ఎంపిపి గాంధారి లత నరేందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు అక్కం స్వామి, మండల మాజీ ఎంపిపి గంట రేణుక రవిందర్, ఎల్లారెడ్డిపేట మాజీ సర్పంచ్ బుర్ర నర్సింలు గౌడ్, ఎల్లారెడ్డిపేట గ్రామాధ్యక్షులు కనికె స్వామి, జిల్లా నాయకులు యెన్నం భూపాల్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, ఘనపూర్ గ్రామాధ్యక్షులు కుంభాల రవి పాల్గొన్నారు.

## ప్రతిపక్షాల మాటలు ప్రజలు నమ్మి మోసపోవద్దు

### -ఎన్నికలప్పుడే ప్రతిపక్షాలకు ప్రజలు గుర్తుకొస్తారు

### -ప్రభాకర్‌రెడ్డికి మద్ధతుగా ఇంటింటి ప్రచారంలో బిఆర్ఎస్ శ్రేణులు



మిరుదొడ్డి, నవంబర్ 05, మనం న్యూస్ః బీజేపి, కాంగ్రెస్ నాయకుల మాటలు ప్రజలు నమ్మి మోసపోవద్దని మిరుదొడ్డి మండల బిఆర్ఎస్ శ్రేణులు అన్నారు. ఆదివారం మిరుదొడ్డి మండల కేంద్రంతోపాటు కాసులాబాద్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెరాస శ్రేణులు మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయకుండా మరోసారి ప్రజలను మభ్య పెట్టేందుకు గ్రామగ్రామాన తిరుగుతున్నాడని ఎద్దేవా చేశారు. బీజేపి, కాంగ్రెస్‌ల మాటలు ప్రజలు నమ్మకూడదన్నారు. గత ప్రభుత్వాలలో జరగని అభివృద్ధి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ సారథ్యంలో దుబ్బాక నియోజకవర్గం ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు. ప్రజలకు తాగునీరు అందివ్వడం జరిగిందన్నారు. ఎన్నికల ముందు వచ్చే ప్రతిపక్ష నాయకులు ఇచ్చే తాయిలాలను తీసుకోకూడదన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాసులాబాద్, మిరుదొడ్డి గ్రామ తెరాస నాయకులు, మండల ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యే వరకు

## ప్రజావాణి రద్దు

### జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్



సిద్దిపేట, నవంబర్ 05, మనం న్యూస్ ప్రతినిధిః రాష్ట్ర శాసన సభ ఎన్నికల సందర్భంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఎన్నికల ఓట్ల లెక్కింపు ముగిసే వరకు రద్దు చేయడం జరిగిందని, ప్రజలెవరూ ప్రజావాణి కార్యక్రమం కోసం కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని సూచించారు.

## మౌనంగా ఉండి కష్టాలు తెచ్చుకోవద్దు

### -యువతులు, మహిళల సంరక్షణకు షీ టీమ్‌లు

### -సిద్దిపేట పోలీస్ కమీషనర్ శ్వేత




సిద్దిపేట అర్బన్, నవంబర్ 05, మనం న్యూస్ః మహిళలు తమ భద్రత కోసం మౌనం వీడి ఇబ్బందుల పట్ల షీ టీమ్‌కు, పోలీసులకు ఫిర్యాదు చేయాలని సిపి శ్వేత తెలిపారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ సీఎం కేఈసార్ మహిళలు, బాలికల రక్షణ గురించి రాష్ట్రంలో ప్రత్యేకంగా షీ టీమ్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళలు, బాలికలకు, విద్యార్థినిలకు రక్షణగా నిలుస్తూ ఈ షీ టీమ్స్ సేవలందించడం జరుగుతుందన్నారు. హాట్‌స్పాట్‌ల వద్ద నిఘా ఉంచడం జరుగుతుందని, సిసి కెమెరాలు పని చేయనట్లయితే సంబంధిత పోలీస్ అధికారులకు రిపేర్ చేయించాలని సూచించడం జరుగుతుందన్నారు. ఫిర్యాదును ఎక్కడినుండైనా చేసేందుకు వీలుగా క్యూఆర్ కోడ్ స్కానింగ్ పోస్టర్లను ముఖ్యమైన ప్రదేశాలలో అతికించబడి ఉంటాయని, ఎవరైనా తమ మొబైల్ ద్వారా క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఫిర్యాదు చేసిన మహిళల వివరాలను గోప్యంగా ఉంచబడుతాయని తెలిపారు.

## ప్రభాకర్‌రెడ్డికి మద్ధతుగా బిఆర్ఎస్ నాయకుల ప్రచారం



తొగుట, నవంబర్ 05, మనం న్యూస్ః తొగుట మండల పరిధిలోని జప్తిలింగారెడ్డిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు, ఎంపి ప్రభాకర్‌రెడ్డికి మద్ధతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కారు గుర్తుపై ఓటేసి బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని, కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ సురేష్ గౌడ్, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు రాజిరెడ్డి, నాయకులు యెన్నం యాదవరెడ్డి, యాదగిరి, రాజు, స్వామి పాల్గొన్నారు.

### నదులకు నడక నేర్పిన సీఎం

# మేడిగడ్డ ఎలా కుంగిందో చెప్పాలి

### -బిఆర్ఎస్ వేసిన ప్రతి నోటిఫికేషన్ కోర్టు మెట్లెక్కింది

### -సబ్ కా సాత్ సబ్ కా వికాస్ బీజేపి నినాదం

### -బీజేపి దుబ్బాక అసెంబ్లీ అభ్యర్థి రఘునందన్‌రావు



దుబ్బాక టౌన్, నవంబర్ 05, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్రానికి కాళేశ్వరం ప్రాజెక్టు తలమానికమని గొప్పలు చెప్పిన బిఆర్ఎస్ ప్రభుత్వం నదులకే నడకలు నేర్పిన గొప్ప సీఎం కేసీఆర్ గొప్పలు చెప్పుకునే ఈ నాయకులు మేడిగడ్డ వద్ద నిర్మించిన ప్రాజెక్టు పిల్లర్లు ఎందుకు కుంగిపోయాయో ప్రజలకు సమాధానం చెప్పాలని బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థి రఘునందన్‌రావు అన్నారు. ఆదివారం రోజున దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని లచ్చపేట, మండల పరిధిలోని ఆకారం, రఘోత్తంపల్లి, గోసాన్‌పల్లి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో పేదరికాన్ని తరిమికొట్టాలన్నది బీజేపి లక్ష్యమని, సబ్ కా సాత్ సబ్ కా వికాస్ బీజేపి నినాదమన్నారు. కానీ రాష్ట్రంలో కాంట్రాక్టు కమీషన్‌ల కోసమే పనులు చేపడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ప్రతి ఒక్కరిపై లక్షా యాభై వేల అప్పును ప్రజలపై రుద్దారన్నారు. బీజేపి పార్టీ ఏ మతానికి కానీ, ఏ వర్గానికి వ్యతిరేకం కాదన్నారు. ముస్లిం మహిళలకు ఇబ్బందులు పెడుతున్న త్రిపుల్ తలాక్‌ను కూడా రద్దు చేసిన ఘనత కేంద్రంలోని నరేంద్రమోదీ సారథ్యంలోని బీజేపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. పదేళ్లుగా ఈ ప్రాంతంలో బిఆర్ఎస్ నాయకులు ఎంపిగా, ఎమ్మెల్యేలుగా ప్రాతినిధ్యం వహించారని, ఏ ఒక్కరు కూడా రోడ్లను వేయించలేదని, గెలిచిన రెండున్నరేళ్లలోనే అసెంబ్లీలో ఇక్కడి రోడ్ల దుస్థితిపై గళమెత్తి నూతన బిటి రోడ్లను వేయించానన్నారు. తప్పు ఎక్కడ జరిగితే అక్కడ కొట్లాడి పేద ప్రజల పక్షాన నిలిచేందుకు ఎల్లప్పుడూ ముందుంటానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు వేసిన ఏ నోటిఫికేషన్ కూడా నిరుద్యోగులకు ఉపయోగపడలేదని, ప్రతి నోటిఫికేషన్ కోర్టులలోకి వెళ్లి ఆపించే పరిస్థితి ఏర్పడిందన్నారు. పేదల సంక్షేమం కోసం పోరాటం చేసే బీజేపిని ఆదరించాలని, కాంట్రాక్టు కమీషన్‌ల పార్టీలను తరిమికొట్టాలన్నారు. నేడు రాష్ట్రంలో ఏదైనా జబ్బుచేస్తే వేసుకోవడానికి మందు గోలీలు దొరొకవని, కానీ అడుగడుగున మద్యం మాత్రం దొరుకుతుందన్నారు. దళితులకు దళితబంధు, బిసిలకు బిసి బంధు ఇవ్వని ఈ ప్రభుత్వం తాగుడులో మాత్రం రాష్ట్రాన్ని నెంబర్‌వన్‌గా నిలిపిందన్నారు. ఎంపిపై జరిగిన దాడిని సిపి పొడిచిన వ్యక్తి తనకు గుర్తింపు కోసం పొడిచానని చెప్తున్నా, నేటికీ ఇక్కడి బిఆర్ఎస్ నాయకులు బీజేపి నాయకులే చేయించారని చెప్పడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. ఎల్లప్పుడూ ఇక్కడి ప్రాంత అభివృద్ధి కోసమే కృషి చేస్తానన్నారు. రెండున్నరేళ్లలోనే ప్రభుత్వం సహకరించకున్నా ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టానని, మరోమారు అవకాశమిస్తే దుబ్బాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుంచేలా కృషి చేస్తానని, ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కమలం గుర్తుకే ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు అంబటి శివప్రసాద్ గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు కిష్టమ్మగారి సుభాష్‌రెడ్డి, రఘోత్తంపల్లి సర్పంచ్ రెడ్డి దేవిరెడ్డి, కౌన్సిలర్ మట్ట మల్లారెడ్డి, నాయకులు మచ్చ శ్రీనివాస్, సుంకు ప్రవీణ్, పుట్ట వంశీ, మల్లుగారి రమణారెడ్డి, పూజాబాల్‌రాజు పాల్గొన్నారు.



## ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తాం

### -కాంగ్రెస్, బీజేపి నుండి బిఆర్ఎస్‌లోకి వలసలు

### -జుబేర్ పాషా, అంజిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరిక



ములుగు, నవంబర్ 05, మనం న్యూస్ః మండలంలోని ప్రతి కార్యకర్తకు తాము అండగా నిలుస్తామని, ఎవరూ అధైర్యపడవద్దని ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, మైనార్టీ యూత్ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు జుబేర్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ములుగు కేఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో పలు పార్టీలకు చెందిన యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ములుగు మండలంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా మా వంతు సహాయం చేస్తామన్నారు. రాబోయే కాలంలో ప్రజలతోపాటు ప్రతి కార్యకర్తకు అండగా అందుబాటులో ఉంటామన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి హరిబాబు, మాజీ ఉప సర్పంచ్ కర్ణాకర్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యులు జాలిగామ దశరథ, నాగేష్, కనకయ్య, ప్రవీణ్, అనిల్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మవద్దు

### -బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరలేదు

### -బిఆర్ఎస్ మండల నాయకురాలు కొంపల్లి పద్మ

సిద్దిపేట రూరల్, నవంబర్ 05, మనం న్యూస్ః ప్రజల్లో పార్టీ ఉనికి కోసం, తమ మనుగడ కోసం ప్రజలను తప్పుదోవ పట్టించేలా కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం సిగ్గుచేటని, వారు చెప్పే మాయమాటలను ప్రజలు నమ్మవద్దని బిఆర్ఎస్ సిద్దిపేట రూరల్ మండలం జక్కాపూర్ నాయకురాలు కొంపల్లి పద్మ అన్నారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీలోకి గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు చేరారంటూ కాంగ్రెస్ అభ్యర్థి పూజల హరికృష్ణ వెల్లడించడం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈమేరకు ఆమె ఆదివారం విలేకర్లతో మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గ ప్రజల కోసం నిరంతరం పరితపించే నాయకుడు మంత్రి హరీష్‌రావుకు అండగా ప్రతి ఒక్కరు నిలబడుతున్నారని, జక్కాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరలేదని, వారంతా మంత్రి హరీష్‌రావు వెంటే నిలిచారన్నారు. నీతి నిజాయితీకి నిదర్శనం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలని, కాంగ్రెస్ పార్టీ నాయకుల మాదిరిగా డబ్బులకు అమ్ముడు పోరని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రజలను అబద్ధాలు చెప్తూ ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా వారు ఎస్సీ ఎస్టీ కులస్తులను కించపరిచేలా మాట్లాడితే సహించేది లేదని, ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ నాయకులకు తగిన బుద్ధి చెప్తామన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారాలను మానుకోవాలని హితవు పలికారు.



## దుబ్బాకలో ఎగిరేది గులాబీ జెండాయే

### ప్రభాకర్‌రెడ్డికి మద్ధతుగా 20వ వార్డు కౌన్సిలర్ ప్రచారం

దుబ్బాక, నవంబర్ 05, మనం న్యూస్ః నవంబర్ 30వ తేదీన జరగనున్న ఎన్నికల్లో దుబ్బాక గడ్డపై ఈసారి ఎగిరేది గులాబీ జెండాయే అని, బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని 20వ వార్డు కౌన్సిలర్ లొంక రాజవ్వ లచ్చయ్య అన్నారు. ఆదివారం రోజున దుబ్బాక పట్టణంలోని 20వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డికి మద్ధతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని, సిద్దిపేట, గజ్వేల్ తరహాలో దుబ్బాక అభివృద్ధి చెందాలంటే అది బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఉప ఎన్నికల్లో మాయమాటలతో గద్దెనెక్కిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు దుబ్బాక అభివృద్ధికి చేసిందేమీ లేదన్నారు. ఇటీవల బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిపై కత్తి దాడి జరగడం చాలా బాధాకరమని, అయినప్పటికీ ఆయనకు దుబ్బాక ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని, ఈసారి ఎన్నికల్లో కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటాన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు స్వర్గం శ్రీనివాస్, జిందం మల్లేశం, బింగి కృష్ణ, వేములవాడ సాయికృష్ణ, రాజేందర్, సిద్ధు, అనిల్, మహిళా నాయకులు లక్ష్మి, పుష్ప, రజిని తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధభేరికి తరలిన ఎంఆర్‌పిఎస్ నాయకులు



చేర్యాల, నవంబర్ 05, మనం న్యూస్ః మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తెలంగాణ రాష్ట్రంలో ఆదివారం ఇందిరాపార్కులో జరిగే మాదిగల యుద్ధభేరి సభకు భారీ ఎత్తున చేర్యాల నుండి ఎంఆర్‌పిఎస్ నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు భూమిగారి రాజేందర్ మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ కోసం బిల్లు ప్రవేశపెట్టాలని ప్రతి మాదిగ కుటుంబానికి దళితబంధు నిరుపేదలకు గృహలక్ష్మి పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. తరలి వెళ్లిన వారిలో చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి మండలాలకు చెందిన నాయకులు కృష్ణ, మల్లయ్య, శ్రీరామ్, అనిల్‌కుమార్ తదితరులు ఉన్నారు.

### మరింత అభివృద్ధికై కేసీఆర్‌ను మూడోసారి సీఎం చేద్దాం



కొండపాక, నవంబర్ 05, మనం న్యూస్ః గత తొమ్మిదేళ్లుగా జరిగిన అభివృద్ధిని ఇలాగే కొనసాగించేందుకు మరింత అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్‌ను మూడోసారి సీఎం చేద్దామని బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. కుకునూరుపల్లి మండలం పిటి వెంకటాపూర్, ఎల్లాయగూడలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ అలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవిందర్, ఈజిఎస్ రాష్ట్ర డైరెక్టర్ కోల సద్గుణ మాట్లాడుతూ గ్రామాల్లోని ఓట్లన్నీ గంపగుత్తగా కారు గుర్తుకే పడాలని కోరారు. బిఆర్ఎస్ అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని, మరింత అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్‌ను మరోసారి భారీమెజార్టీతో గెలిపిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అమరేందర్, రుషి, కాచం నవీన్‌కుమార్, కోల రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

# శారీరక శ్రమ నిత్య జీవితంలో భాగం కావాలి

### శారీరక శ్రమ నిత్య జీవితంలో భాగం కావాలి

### -నిరంతరం ఆరోగ్యం పట్ల అవగాహన పెంచుకోవాలి

### -పరుగెత్తడం జీవితంలో భాగం కావాలి

### -పోలీస్ కమీషనర్ శ్వేత



సిద్దిపేట అర్బన్, నవంబర్ 05, మనం న్యూస్ః రోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్య పరిరక్షణలో భాగంగా శారీరక శ్రమ నిత్య జీవితంలో భాగం కావాలని సిద్దిపేట పోలీస్ కమీషనర్ శ్వేత అన్నారు. ఆదివారం సిద్దిపేట ఆక్సిజన్ పార్కులో నిర్వహించిన 5కె రన్‌లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యం ఎంతో విలువైందని, ఆరోగ్యాన్ని పది కాలాల పాటు పదిలంగా కాపాడుకోవడానికి యాక్టివ్ లైఫ్ స్టైల్ మనందరి జీవితంలో విడదీయరాని విశేషమైన భాగంగా మారాలని సూచించారు. ఆస్తుల సంపాదన మాదిరిగా ప్రతిదినం క్రమం తప్పనిసరిగా వ్యాయామం చేస్తూ ఆరోగ్యం అనే బ్యాంకు ఖాతాలో రికరింగ్ డిపాజిట్ మాదిరిగాజ మ చేస్తూ వెళ్లాలన్నారు. ఆరోగ్యం పట్ల అవగాహన పెంచుకోవాలని, పరుగెత్తడం మన జీవితంలో విడదీయరాని భాగంగా మార్చుకోవాలన్నారు. అనంతరం తొలి పరుగులో పాల్గొన్న శిక్షణ పొందుతున్న వారికి ప్రత్యేకంగా రూపొందించిన టీ షర్టులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రన్నర్స్ అసోసియేషన్ అద్యక్షులు కత్తుల బాపురెడ్డి, త్రీ టౌన్ సిఐ భాను ప్రకాష్, వన్‌టౌన్ సిఐ కృష్ణారెడ్డి, పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు నారాయణరెడ్డి, రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు పన్యాల రాజిరెడ్డి, ముత్యాల సురేందర్‌రెడ్డి, పాతూరి సుజాత, మాలతి, రమాదేవి, గీతా దేవి, సతీష్, కె.వి.ఎన్. రెడ్డి, సునంద లక్ష్మణ్, వనజ, అరుణ, జ్యోతిర్మయి, శ్రీనివాస్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు లోబడి ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు చేయాలి

### జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శరత్



సంగారెడ్డి, నవంబర్ 05, మనం న్యూస్ః ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు నిబంధనలకు లోబడి ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శరత్ అధికారులకు సూచించారు. రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, ఆర్ అండ్ బి ఎన్నికల విభాగ సిబ్బందిత తదితర అధికారులతో ఆయన ఆదివారం రుద్రారం వద్ద గల గీతం యూనివర్సిటీలోని సమావేశ మందిరంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లు, పాటించాల్సిన నియమ నిబంధనల గురించి సమీక్షించారు. ఎన్నికల నిబంధనల మేరకు ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు చేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతించడానికి గల నిబంధనలు, కౌంటింగ్ ఏజెంట్‌ల నియామక నిబంధనలు, అబ్జర్వర్‌లకు సంబంధించి చేసుకోవాల్సిన ఏర్పాట్లు రాండమైజేషన్, పోస్టల్‌బాలెట్ కౌంటింగ్ ఏవిధంగా చేయాలనే తదితర విషయాలు వివరించారు. స్ట్రాంగ్‌రూమ్, కౌంటింగ్ హాల్‌కు ఎంట్రీ, ఎగ్జిట్ ఉండాలని, ప్రతి ప్రాంతంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఓట్ల లెక్కింపులో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎలాంటి పొరపాట్లకు అధికారులు తావివ్వరాదని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ నగేష్, డిప్యూటీ కలెక్టర్ మహిపాల్‌రెడ్డి, సంగారెడ్డి, జహీరాబాద్, ఆందోల్, నారాయణఖేడ, పటాన్‌చెరు రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మల్లన్నను దర్శించుకున్న సౌత్ సెంట్రల్ రైల్వే ఓరల్ ఇంచార్జ్



కొమురవెల్లి, నవంబర్ 05, మనం న్యూస్ః తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన మల్లికార్జున స్వామిని ఆదివారం రోజున సౌత్ సెంట్రల్ రైల్వే హైదరాబాద్ ఓరల్ ఇంచార్జ్ ఆఫ్ ఆపరేటింగ్ డిపార్ట్‌మెంట్ బి. వెంకన్న దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పూజారులు స్వాగతం పలికి ఆయనచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మల్లన్న దేవాలయ సమీపంలో రైల్వే స్టేషన్‌కు అనుమతి పూర్తికావస్తుందని ఆయన తెలిపారు. త్వరలోనే కొమురవెల్లిలో రైల్వేస్టేషన్ అందుబాటులోకి రానుందని ఆయన తెలిపారు.

## కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపిద్దాం

### -ఎమ్మెల్సీ యాదవరెడ్డి, డిసిసిబి ఛైర్మన్ దేవేందర్‌రెడ్డి



కొండపాక, నవంబర్ 05, మనం న్యూస్ః గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపిద్దామని ఎమ్మెల్సీ యాదవరెడ్డి, డిసిసిబి ఛైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన అనంతరం వారు మాట్లాడారు. సమాజంలో ప్రతి వ్యక్తి ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా సంక్షేమ పథకాలను అమలు చేసి దేశంలోనే ఆదర్శంగా నిలిపిన కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిగా చేయడం మన బాధ్యతగా భావించాలన్నారు. ప్రజలకు ఎలాంటి కష్టాలు లేకుండా గ్రామాలను అభివృద్ధి చేసి పట్టణాలుగా మార్చిన కేసీఆర్‌కు అండగా నిలుద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నూనె కుమార్, భారత జాగృతి కార్యదర్శి అనంతుల ప్రశాంత్, మాజీ ఎంపిపి అనంతుల పద్మ, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు చిట్టి మాధురి, రైతుబంధు సమితి మండల కో ఆర్డినేటర్ రాగల దుర్గయ్య, సమన్వయ కమిటీ సభ్యులు సురేందర్‌రావు, గోన శ్రీనివాస్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు సాయిబాబా, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు ఆరెపల్లి మహదేవ్‌గౌడ్, సర్పంచ్ రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

## సిపియం పార్టీ అభ్యర్థి కనకారెడ్డిని గెలిపించండి

### సిపియం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి



కొమురవెల్లి, నవంబర్ 05, మనం న్యూస్ః జనగామ నియోజకవర్గ సిపియం పార్టీ అభ్యర్థి కనకారెడ్డిని గెలిపించాలని సిపియం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యులు బద్ధిపడగ కిష్టారెడ్డి అధక్షతన మండల కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలనే ఎజెండాగా మార్చుకొని పార్టీ పోరాటం చేస్తుందన్నారు. సిపియం పార్టీ అభ్యర్థిగా మోకు కనకారెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిగా జనగామ నియోజకవర్గంలో పోటీ చేస్తున్నాడని ప్రజలు ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దూల్మిట్ట మండలాల్లో పార్టీ పటిష్టంగా ఉండి గ్రామస్థాయిలో సర్పంచ్లు గెలిచిన సంగతి గుర్తు చేశారు. పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే నిరంతనం పేద బడుగు బలహీన వర్గాల సమస్యలపై అసెంబ్లీలో గలమెత్తుతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దాసరి కళావతి, సర్పంచ్‌లు చెరుకు రమణారెడ్డి, తాడూరి రవిందర్, మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, మండల కమిటీ సభ్యులు తేలు ఇస్తారి, బక్కెల్లి బాలకిషన్, ఉల్లంపల్లి సాయిలు, తాడూరి మల్లేశం, దాసరి చక్రపాణి, మేకల కృపాకర్, సార్ల యాదయ్య, ఆరుట్ల రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఏ కష్టం రాకుండా కాపలాదారుడిలా పనిచేస్తా




**-బీజేపీ రాకతో గ్రామాల్లో పండుగ వాతావరణం**

**-గజ్వేల్‌లో హరీష్ అడుగుపెడితే మేము సిద్దిపేటలో అడుగేస్తాం**

**-బీజేపి పార్టీలో అందరికీ సముచిత స్థానం**

**-గజ్వేల్ బీజేపి అభ్యర్థి ఈటల రాజేందర్**




గజ్వేల్, నవంబర్ 05, మనం న్యూస్: తెలంగాణ ప్రజలకు ఏ కష్టం వచ్చినా యావత్ తెలంగాణకు కాపలాదారుడిగా పని చేస్తానని గజ్వేల్ అసెంబ్లీ బీజేపి అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బీజేపి నాయకుల కార్యకర్తల సమావేశంలో ఈటల పాల్గొన్నారు. గజ్వేల్ మున్సిపల్ పరిధితోపాటు గజ్వేల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి వివిధ పార్టీల కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో ఈటల రాజేందర్ సమక్షంలో బీజేపిలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో గజ్వేల్ నియోజకవర్గంలో కేసీఆర్ బాధితులు చాలామంది ఉన్నారని, అందులో నేను కూడా బాధితున్ని కాబట్టే గజ్వేల్ ప్రజలందరికీ నేను అండగా ఉంటానని భరోసానిచ్చారు. పదేళ్ల వరకు కే సీఆర్‌కు గజ్వేల్ ప్రజాప్రతినిధులు ప్రజలు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. తాను ఇక్కడ పోటీ చేస్తున్నా అని తెలియగానే వారంతా గుర్తుకు వచ్చారని, గజ్వేల్ ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వంపై విరక్తి చెందారని, ఏ గ్రామానికి వెళ్లినా మమ్మల్ని ఆశీర్వదించి బీజేపికే ఓటు వేస్తామని ప్రజలు అంటున్నారన్నారు. తాను ఏ గ్రామంలో ప్రచారానికి వెళ్లినా ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తుందని, గ్రామంలో బీజేపి రాకతో పండుగ వాతావరణం ఏర్పడుతుందని, ప్రజల ముఖాల్లో సంతోషం కనబడుతుందన్నారు. బిఆర్ఎస్ నాయకుల బెదిరింపులకు ఎవరూ భయపడకూడదని, భయపడితే బానిస సంకెళ్లు తప్ప స్వేచ్ఛా స్వాతంత్ర్యం మళ్లీ కోల్పోతామన్నారు. కల్వకుంట్ల కుటుంబానికి, కేసీఆర్‌కు ఈసారి గజ్వేల్ ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. హరీష్‌రావు గజ్వేల్‌లో అడుగు పెడితే మేము సిద్దిపేటలో అడుగు పెట్టవలసి వస్తుందన్నారు. అంతకుముందు ఆయా పార్టీల నుండి బీజేపిలో చేరిన వారికి ఆయన పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపి మేనిఫెస్టో కమిటీ సభ్యులు కప్పర ప్రసాద్‌రావు, బీజేపి నాయకులు గాడిపల్లి భాస్కర్, మాదాడి జశ్వంత్‌రెడ్డి గురువారెడ్డి, కుడిక్యాల రాములు, బీజేపి జిల్లా ఉపాధ్యక్షులు పేర్ల శ్రీనివాస్‌రెడ్డి, రామ్‌రెడ్డి, మహేష్, మనోహర్, కృష్ణమూర్తి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్, బీజేపి జిల్లా నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## బెల్టుషాపులు, అక్రమ గ్యాస్ ఫిల్లింగ్ కేంద్రాలపై దాడులు

**పలు సామాగ్రి స్వాధీనం**



సంగారెడ్డి, నవంబర్ 05, మనం న్యూస్: సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఆదేశాల మేరకు జిల్లా సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ టీమ్‌గా ఏర్పడి జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయి తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా నమ్మదగిన సమాచారం మేరకు కోహిర్‌మండలం పీచర్యగడి గ్రామానికి చెందిన మహ్మద్ గౌస్ అనే వ్యక్తి గ్రామంలో రహస్యంగా అక్రమంగా గ్యాస్ ఫిల్లింగ్ చేస్తున్నాడనే సమాచారం మేరకు దాడులు నిర్వహించి ఫుల్ ఇండేన్ గ్యాస్ డొమెస్టిక్ సిలిండర్‌లు 13, ఫుల్ భారత్ గ్యాస్ డొమెస్టిక్ సిలిండర్‌లు 19, ఖాళీ ఇండేన్ గ్యాస్ డొమెస్టిక్ సిలిండర్‌లు 6, ఖాళీ హెచ్‌పి గ్యాస్ సిలిండర్ 1, ఖాళీ సూపర్ గ్యాస్ సిలిండర్ 1, చిన్న సిలిండర్‌లు ఖాళీవి 63, రీఫిల్లింగ్ పైప్‌లు 40, వేయింగ్ మిషన్ 01, స్క్రూడ్రైవర్ 01, స్పానర్ 01 స్వాధీనం చేసుకొని నిందితున్ని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న సొత్తును విచారణ నిమిత్తం కోహిర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం జహీరాబాద్ టౌన్‌లో బెల్టుషాప్ నడుపుతున్న దుకాణంపై దాడులు నిర్వహించి సుమారు 44 లీటర్ల అక్రమ మద్యం సీజ్ చేసి కేసులు నమోదు చేశారు.



# కోడ్ ఉల్లంఘిస్తే సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలి

**జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శరత్**



సంగారెడ్డి, నవంబర్ 05, మనం న్యూస్: భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎవరైనా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినట్లయితే బాధ్యత గల పౌరులుగా ప్రతి ఒక్కరు సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శరత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటర్లను మభ్య పెట్టేందుకు ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం ఇతర వస్తువులు పంపిణీ చేయడం, ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడినట్లయితే వాటి ఫోటోలు, లైవ్ వీడియోలు తీసి సి-విజిల్ యాప్‌లో పంపాలన్నారు. ఫిర్యాదులపై వంద నిమిషాల్లో సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని, ఫోటోలు, వీడియోలు తీసే సమయంలో అప్‌లోడ్ చేసే సమయంలో జిపిఎస్ ఆన్‌లో ఉంచాలని, జియోగ్రాఫిక సమాచారం ద్వారా ఆటోమేటిక్‌గా లొకేషన్ నమోదవుతుందన్నారు. సభలు, సమావేశాల్లో విద్వేషపూరిత ప్రసంగాలు చేసినా, పార్టీ అభ్యర్థులు పంపిణీ చేసే డబ్బులు, మద్యం బహుమతులు వంటి వివరాలను అనుమతి లేకుండా నిర్వహించే ర్యాలీల వంటి వాటి వివరాలు యాప్ ద్వారా పంపాలన్నారు. ముఖ్యంగా యువత సి-విజిల్ యాప్‌ను ఉపయోగించి ఎన్నికల్లో జరిగే అక్రమాలను ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారి పేర్లను, వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.



## యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దు

**-బిఆర్ఎస్ జిల్లా నాయకులు**

జగదేవ్‌పూర్, నవంబర్ 05, మనం న్యూస్: గ్రామీణ ప్రాంతాల్లో ఉండే క్రీడాకారులను ప్రోత్సహించడానికి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు జెడ్పిటిసి సుధాకర్‌రెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షులు కిరణ్‌గౌడ్ అన్నారు. ఆదివారం జగదేవ్‌పూర్ మండలంలోని మునిగడపలో యువతకు క్రికెట్ టోర్నీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గ్రామీణ ప్రాంత యువకులు రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలని పేర్కొన్నారు. క్రీడలతోపాటు చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. ఈ టోర్నీలో గెలుపొందిన విన్నర్ జట్టుకు రూ.. 10వేలు, రన్నరప్ జట్టుకు రూ.5 వేలు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ గుర్రం శ్రీనివాస్, గుర్రం సుధాకర్, పబ్బ హరిగౌడ్, తలారి శివలింగం, జితేందర్‌రెడ్డి, ఐలయ్య గౌడ్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

**-గజ్వేల్ సిఐ జాన్‌రెడ్డి**



గజ్వేల్, నవంబర్ 05, మనం న్యూస్: ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధమని గజ్వేల్ సిఐ జాన్‌రెడ్డి అన్నారు. ఈనెల 30న జరిగే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలీస్ కమీషనర్ ఆదేశానుసారం గజ్వేల్ పట్టణ ఆర్ అండ్ ఆర్ కాలనీలో సిఐ జాన్‌రెడ్డి, ఎస్ఐ శంకర్, ఏఎస్ఐ పరశురాములు కేంద్ర బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధమన్నారు. ప్తరి ఒక్కరు తమ ఓటును తమకు నచ్చిన నాయకుడికి వేసి సద్వినియోగం చేసుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటును వినియోగించుకోవాలన్నారు. గ్రామాల్లోకి ఏ పార్టీ వారు వచ్చి ప్రచారం చేసినా అడ్డుకోవద్దని, ప్రజాస్వామ్యంటో ఎవరైనా ప్రచారం చేసుకునే హక్కు ఉందని, కానీ ఓటు ద్వారా ప్రజలు మాత్రం తమకు నచ్చిన నాయకుడిని ఎన్నుకోవచ్చన్నారు. ఎవరైనా బెదిరింపులకు పాల్పడిన, ప్రలోభాలకు గురి చేసినా పోలీసులకు సి విజయ్ యాప్ ద్వారా సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందిన వంద నిమిషాల్లోనే సంబంధిత అధికారులు అక్కడికి వచ్చి తగిన చర్యలు తీసుకుంటారన్నారు.

# రాష్ట్రంలో రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమే

### -గ్రామ గ్రామాన బిఆర్ఎస్ నాయకుల ప్రచారం

గజ్వేల్/జగదేవ్‌పూర్, నవంబర్ 05, మనం న్యూస్ః త్వరలో జరిగే ఎన్నికల్లో గజ్వేల్‌లో కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించడంతోపాటు మరోసారి హ్యాట్రిక్ సీఎంగా నిలబెడుతామని, మరోసారి రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి రానుందని బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. జగదేవ్‌పూర్ పార్టీ కార్యలయంలో మండల పరిధిలోని తిమ్మాపూర్‌కు చెందిన దళితులు ఆదివారం బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారి పార్టీ ఇంచార్జ్ రాధాకృష్ణ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలేశం గౌడ్, జెడ్పీటిసి సుధాకర్‌రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఆత్మకమిటీ ఛైర్మన్ రంగారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు రాచర్ల నరేష్, ఏఎంసి వైస్ ఛైర్మన్ ఉపేందర్‌రెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు. జగదేవ్‌పూర్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాజీ హౌసింగ్ కార్పోరేచైర్మన్ , రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ అన్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందించిన ఘనత ముఖ్యమంత్రిదే అన్నారు. సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని, గజ్వేల్ ప్రజలంతా కేసీఆర్‌కు లక్ష పై చిలుకు మెజార్టీతో గెలిపిస్తారన్నారు.



### గజ్వేల్‌లో...

గజ్వేల్‌లో గతంలో ఎవరూ ఊహించని విధంగా కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి జరిగిందని, యావత్ దేశం గజ్వేల్ వైపు చూస్తుందని మున్సిపల్ ఛైర్మన్ రాజమౌళి అన్నారు. ఆదివారం 18వ వార్డు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ సుధాకర్‌రెడ్డి, మాజీ హౌజింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ మడుపు భూంరెడ్డి హాజరై మాట్లాడారు. గజ్వేల్‌ను కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. ఈసారి గజ్వేల్‌లో కేసీఆర్ విజయం ఖాయమని, కానీ మెజార్టీపై దృష్టి సారించాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. గజ్వేల్‌లో రైల్వే లైన్ నిర్మాణం, జిల్లా ఆసుపత్రితోపాటు పలు అభివృద్ధి పనులు చేపట్టిన గజ్వేల్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిద్దిద్దారన్నారు. ఆచరణకు సాధ్యం కాని హామీలను ప్రతిపక్షాలు మేనిఫెస్టోలో సమర్పించి ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నాయని, కానీప్రజలు వాటిని నమ్మే స్థితిలో లేరన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏదో ఒక రూపంలో ప్రతి ఇంటికి అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ జకీయొద్దీన్, కౌన్సిలర్లు రజిత గౌడ్,భాగ్యలక్ష్మి దుర్గా ప్రసాద్, బాలమణి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ వైస్ ఛైర్మన్ అరుణ భూపాల్‌రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు నవాజ్‌మీరాతోపాటు తదితరులు పాల్గొన్నారు.








### ఎస్సీ వర్గీకరణకు మాదిగ ఉపకులాలు ఏకం కావాలి

### 11న ఛలో హైదరాబాద్ విజయవంతం చేయాలి

గజ్వేల్, నవంబర్ 05, మనం న్యూస్ః ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తక్షణమే చట్టబద్ధత కల్పించాలని కోరుతూ నవంబర్ 11న మందకృష్ణ మాదిగ నేతృత్వంలో హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో జరిగే మాదిగ మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభకు గజ్వేల్ నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు మైస రాములు మాదిగ, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు ముంద్రాతి కృష్ణ మాదిగ కోరారు. ఈ సందర్భంగా పట్టణంలోని మోచి కుల పెద్దలు, యువకులు కొడకండ్ల గ్రామ యువకులతో సమావేశం నిర్వహించి కరపత్రాలు విడుదల చేశారు. ఈ సభకు చట్టం చేసే దేశ ప్రధాని మోదీ వస్తున్నందున ఎస్సీ వర్గీకరణ కోసం పార్టీలు, సంఘాలకు అతీతంగా అంతా ఏకమై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోచి సంఘం అధ్యక్షులు బైరి రవి, నాయకులు సురేందర్, వేణు, శ్రీనివాస్, రమేష్, యాదగిరి, కొడిషల కిషన్, కొడిషల గిరిబాబు, రాజు, ముకేష్, కృష్ణ, నవీన్, కార్తీక్, బాబు పాల్గొన్నారు.

## ఎన్ని శక్తులు ఒక్కటైనా బిఆర్ఎస్‌ను ఏమీ చేయలేవు

### వినూత్న కార్యక్రమాలతో బిఆర్ఎస్ ప్రచారం

జగదేవ్‌పూర్, నవంబర్ 05, మనం న్యూస్ః ఎన్ని శక్తులు ఒక్కటైనా బిఆర్ఎస్ పార్టీని ఏమీ చేయలేవని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జగదేవ్‌పూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు మండల పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్‌ల ఇంట్లో చేపలు కడుగుతూ వారితో ముచ్చటించి గ్రామ శాఖ అధ్యక్షులు బుద్ధనాగరాజు,





ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షులు కిరణ్‌గౌడ్, ఎంపిటిసి కవిత శ్రీనివాస్‌రెడ్డి ప్రచారం నిర్వహించగా మంగలిషాపులో ఎంపిపి బాలేశం గౌడ్ గడ్డం గీస్తూ ప్రచారం నిర్వహించారు. మండల ఇంచార్జ్ రాధాకృష్ణశర్మ అభివృద్ధి పథకాలపై అంబేద్కర్ చౌరస్తాలో ప్రజలకు వివరించారు. మరోసారి కేసీఆర్‌ను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, ఎంపిపి బాలేశం గౌడ్, జెడ్పీటిసి సుధాకర్‌రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఆత్మ కమిటీ ఛైర్మన్ గుండా రంగారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కిరణ్‌గౌడ్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు కవిత శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా యూత్ నాయకులు సంతోష్‌రెడ్డితోపాటు పాల్గొన్నారు.